## సిక్కోలు కథలు' ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు31, ప్రభాతవార్త: ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్, ఇంగ్లీష్ విభాగాధిపతి ఆచార్య జి.చెన్నారెడ్డి రచించిన మొదటి పుస్తకం 'సిక్కోలు కథలు' మొదటి నవల 'మరో మహాత్మా' అనే పుస్తకాలను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సోమవారం



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ చెన్నారెడ్డిలో ఉన్న బహుళ విభాగాల జ్ఞానం ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. తాను రెండు పీహెచ్‌డిలు చేశారన్నారు. అలాగే తన పర్యవేక్షణలో 35 పీహెచ్‌డీలు ఇచ్చారని కొనియాడారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్ సిద్దయ్య, ఓఎస్‌డి ఆచార్య సునీత, సిడిఇ డైరెక్టర్ డా॥నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ,డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్‌లు ఆచార్య ఉదయకుమార్, ఆచార్య సంధ్యాకోల్, మహిళా వసతిగృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ విజయకు ప్రతిష్ఠాత్మక ఏంజిల్స్ అవార్డు ప్రదానం

గుంటూరు మెడికల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త : పక్షవాత రోగులు త్వరగా కోలుకునేలా నాణ్యమైన చికిత్సలందిస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నందుకు గాను ప్రముఖ న్యూరాలజిస్ట్,లలితా




సూపర్ స్పెషాలిటిస్ హాస ్పటల్ నిర్వాహకురాలు డాక్టర్ పమిడిముక్కల విజయకు ప్రతిష్ఠాత్మక వరల్డ్ స్ట్రో ్క ఆర్గనైజేషన్ ఏంజిల్ ్స అవార్డు లభించింది.ఈనెల 25నుంచి 29వరకు సింగపూర్‌లో వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్ 2022 సదస్సు జరిగింది. న్యూరో సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ విజయ ప్రతిష్ఠాత్మక డైమండ్ అవార్డును అందుకున్నారు. సదస్సులో దేశవిదేశాలకు చెందిన పేరుగాంచిన వందలాదిమంది సీనియర్ న్యూరాలజిస్టులు పాల్గొన్నారు.డాక్టర్ విజయ పక్షవాతం పై విస్తృత అధ్యాయనం చేసి వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్ సదస్సులో రెండు ఒరిజినల్ సైంటిఫిక్ రీసెర్చ్ పేపర్లు సమర్పించారు.అవార్డు పొందిన అనంతరం గుంటూరు చేరుకున్న డాక్టర్ విజయ మాట్లాడుతూ మనదేశంలోన ఏటా 18లక్షల మంది పక్షవాతం బారిన పడటం ఆందోళన కలిగించే అంశమన్నారు. మాట తడబాటు,మూతి వంకర బోవడం,చూపు మందగించడం,కాళ్ళు చేతులు నిస్సత్తువగా మారి స్వాధీనం కోల్పోవడం వంటివి లక్షణాలు కనిపించిన వెంటనే రోగిని దగ్గరలోని స్ట్రో ్క సెంటర్‌కు తరలించినట్లయితే అత్యాధునిక చికిత్సలు అందించి వైకల్యం బారినపడకుండా సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలి విధానాలు అలవర్చుకోవడం ద్వారా 80శాతం పక్షవాతాలను నివారించవచ్చని డాక్టర్ విజయ సూచించారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు,నగర ప్రముఖులు డాక్టర్ విజయకు అభినందనలు తెలిపారు.

## తక్కెళ్లపాడులో 'బాదుడే బాదుడు' కార్యక్రమం



పెదకాకాని,అక్టోబర్31.ప్రభాతవార్త: మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలో సోమవారం తెలుగుదేశంపార్టీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు,ధూళిపాళ్ళనరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలుపుతూ,ఉద్యోగ,వ్యాపార,ఉపాధి వ్యవసాయ రంగాలు అభివృద్ధి చెందలేదని.నియంత్రణ లేనినిత్యావసర వస్తువుల ధరలు,ప్రభుత్వ అధిక పన్నుల వసూలు తదితర అంశాలకు నిరసనగా బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మండల అధ్యక్షుడు వలివేటి మురళి,మాజీ శివాలయ ఛైర్మన్ దర్శి భాస్కరరావు,జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి గద్దం శ్రీనువాసు.పొన్నూరు ఎస్.సిసెల్ అధికార ప్రతినిధి అత్యకూరు వెంకటేశ్వర్లు,పెదకాకాని గ్రామ అధ్యక్షుడు మల్లిఖార్జునరావు,గ్రామం ప్రధానకార్యదర్శి బోయిపాటి రామోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన కాకాని శివాలయం

పెదకాకాని,అక్టోబర్31,ప్రభాతవార్త: మొదటి కార్తీకసోమవారాన్నిపురస్కరించుకొని కాకాని శివాలయం భక్తులతో కళకళ అడింది.వేకవజామున భక్తులు యజ్ఞాలబావివద్ద కార్తీక స్నానమాచరించి





అత్యంతభక్తి శ్రద్ధలతో శ్రీ స్వామివారిని దర్శించుకుని దేవాలయ ప్రాంగణములో దంపతులు,మహిళలు దేవస్థానమువారు ఏర్పాటు చేసిన ప్రదేశం నందు కార్తీక దీపారాధనలు చేసినారు.భక్తులకు దర్శనముఅభిషేకములు తర్వితగతిన జరుగుటకు అలయ సహాయకమీషనర్ ప్రత్యక్షముగా పర్యవేక్షించినారు.జిల్లా కలెక్టరు సతీమణి సోమవారం స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు.అలయ అధికారులుదర్శన ఏర్పాటు చేసి స్వామివారి ప్రసాదమును అందజేశారు.క్యూలైనుల ఉన్న భక్తులకు మంచినీళ్ళ బాటిల్స్‌ను,పాలను దాతలు భక్తులకు అందించుటకు సహకరించారని సహాయకమీషనర్ యన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



పెదనందిపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త : దేశ సమగ్రత సమాఖ్యతల పరిరక్షణకు కృషిచేసిన ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ జయంతిని సోమవారం పెదనందిపాడు శాఖా గ్రంధాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రంధాలయ నిర్వాహకులు పి.సుభాషిణి, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘన నివాళులర్పించారు. ఎస్టియు నాయకులు మోహన్‌రావు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడు అని భారత్ తొలి హోంశాఖమంత్రిగా ఉప ప్రధానమంత్రిగా దేశ ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు.విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరారు.కార్యక్రమంలో పి సుభాషిణి,గారపాటి రమేష్,గేరా రామస్వామి,మంజుల,వంశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలను నిలబెట్టడానికి సమిష్టిగా కృషిచేద్దాం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** జ్ఞానమే అన్నింటికన్నా గొప్పధనమని,ఎవరికి వారు నేనెంత ధనవంతుడ్ని అని ప్రశ్నించుకోవాలని అన్ని రంగాల్లో పురోగమిస్తున్న మనం మానవీయ విలువల్ని నిలబెట్టగలుగుతున్నామా అని ఆలోచించాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. డాక్టర్లు,ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ పర్సనల్ ్స తోనే సమాజం ఆరోగ్యవంతమైపోదని తెలిసికూడా మౌనంగా ఉంటున్నా మని , శాస్త్రవైజ్ఞానిక,సాంస్కృతిక రంగాల్లోని భారతీయుల జీవితాల్ని క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తే గొప్ప వ్యక్తు లుగా గొప్పకళాకారులుగా గొప్ప శాస్త్రజ్ఞులుగా వారు ఎలా ఎదిగారన్నది అర్థమవుతుందని అన్నారు. నేటి తరానికి మహనుభావుల్ని గురించి తెలియజేయాలని నైతిక విలువల్ని పెంచేలా సమిష్టిగా కృషిచేయాలని పేర్కొన్నారు.

## యుఏఈ మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం

**గుంటూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** దేశంలోని అతిపెద్ద బంగారు,వజ్రాభరణాల రిటైల్‌చైన్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,భారతదేశం మరియు యుఏఈ మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింది 25కిలోల బంగారాన్ని దిగుమతి చేసుకున్న భారతదేశపు మొట్టమొదటి ఆభరణాదల వా ్యపారిగా అవతరించిందని సంస్థ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహ్మద్ తెలిపారు.ఈ ఒప్పందం ప్రకారం ఒక శాతం సుంకం రాయితీతో ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా బంగారం దిగుమతి చేసుకున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేక్ ఇన్ ఇండియా,మార్కెట్ టు ది వరల్డ్ చొరవను మరింత బలోపేతం చేయడంతో పాటు భారతీయ ఆభరణాల నైపుణ్యం యొక్క ప్రాశస్త్యాన్ని గ్లోబల్ మార్కెట్లలో వ్యాప్తి చేయడానికి దోహదపడుతుంది2022మే నెలల ఈ ఒప్పందం ప్రకారం పన్ను రాయితీలతో యుఏఈ కి ఆభరణాలను ఎగుమతి చేయడానికి మొదట అనుమతి పొందిన కొన్ని ఆభరణాల వ్యాపారసంస్థల్లో మలబార్ కంపెనీ కూడా ఒకటని అహ్మద్ పేర్కొన్నారు.

## నగరపాలక సంస్థ అదనపు కమీషనర్‌గా రోజా



గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 31, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమీషనర్‌గా పెద్దిరోజా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా బాపట్ల డిఆర్‌ఓగా విధుల్లో ఉన్న పెద్దిరోజాను గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమీషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.సదరు ఉత్తర్వుల మేరకు సిడిఎంఏ కార్యాలయం ఈనెల 27న పురపాలక శాఖ ఉత్తర్వులను జారీచేశారు.సోమవారంనగర కమీషనర్ కీర్తి చేకూరి జాయినింగ్ రిపోర్ట్ అందించి విధుల్లో చేరారు.

## చేనేత కార్మికులందరికీ 'నేతన్న నేస్తం' వర్తింపజేయాలి

### --రాష్ట్ర కార్యాలయం ఎదుట ధర్నా

**మంగళగిరి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

చేనేత కార్మికులందరికీ నేతన్ననేస్తం వర్తింపచేయాలని కోరుతూ మంగళగిరి మండలం యర్రబాలెంలో గల రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమ ంత్రి అధికారానికి రాగానే చేనేత రక్షణకు కట్టుబడి ఉంటానని బడ్జెట్లో కేటాయింపులు పెంచుతానని కార్మికులను ఆదుకుంటానని చెప్పి నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.నేతన్న నేస్తం కొంతమందికే వర్తింపచేశారని




మిగిలిన అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.సొంతింట్లో మగ్గం పెట్టుకునే అవకాశం లేనటువంటి నిజమైన కార్మికులకు ఈ పథకం అందడం లేదన్నారు.చేనేత వస్త్రాలకు బదులుగా పవర్‌లూమ్ వస్త్రాలను సరఫరా చేయడం తగదన్నారు.విద్యార్థులకు అందించే బట్టలను చేనేత బట్టలను మాత్రమే ఇవ్వాలన్నారు.జిఎస్టీ ఎత్తివేయాలని,చేనేత బట్టలను మాత్రమే విద్యార్థులకు అందించాలని చేనేతకు కేటాయించిన 11రకాల రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు.చేనేత సహకార సంఘాలకు నూలు సబ్సిడీ పావలా వడ్డీ,రిబేట్,త్రిఫ్ట్‌ఫండ్ కోసం ఇవ్వవలసిన రూ.70కోట్ల బకాయిలును వేంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చేనేతపై జిఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని పట్టునూలు ధరలు తగ్గించాలని కోరారు.కేంద్రప్రభుత్వ 2017లో నిలుపుదల చేసిన జీవితబీమా, ఆరోగ్య బీమాలను పునరుద్దరించాలని వయస్సుతో నిమిత్తం లేకుండా లక్షన్నరకు పెంచాలని కోరారు.ప్రతి చేనేత కార్మికులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని,బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దుచేయాలని,చేనేత పార్కులను ఏర్పాటుచేయాలని కార్మికులకు ఇళ్ళ స్థలాలు పక్కా ఇల్లు నిరి ్మంచి ఇవ్వాలని కోరారు.ఇతర సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కౌతారపు వెంకటేశ్వరరావు,డోకుపర్తి రామారావు,దుర్గారావు,సిహెచ్ సీతారామాంజనేయులు,జంజనం శివ భవన్నారాయణ,మూలం చంద్ర,నల్లు శ్రీనివాసరావు,జొన్నాదుల చంద్రమౌళి,బిట్రా రాంబాబు పాల్గొన్నారు.

## శివ..శివ నామంతో హోరెత్తిన శివాలయాలు

### ఘనంగా కార్తీక సోమవారం పూజలు

**కొల్లిపర,అక్టోబరు 31 ప్రభాతవార్త:** కార్తీకమాసం..కృష్ణానదిలో స్నానాలు..ఆలయాలలో ప్రత్యేక పూజలు...వంటివి చేస్తూ మహిళలు శివన్నామస్మరణలో పూర్తిగా లీనమై భక్తిపారవశ ్యంలో మునిగితేలారు.కార్తీక సోమవారం కావటంతో



శివాలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పోటెత్తారు .శివ..శివ. .అనుకుంటూ ఆలయం అంతా హోరెత్తించారు .ఉదయాన్నే కృష్ణానదిలో స్నానమాచరించి శివాలయంలో ధీపాలు వెలిగించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీనిలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్వేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.అర్చకులు సోమరాజుపల్లి నాగరాజుశర్మ స్వామి వార్లకు ఆకాశధీపం పూజ,పల్లకీసేవ జరిగింది.మహన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకాలు, పంచామృతాలు,12 ఫలాల రసాలతో స్వామి వారికి అభిషేకం చేయటం,అమ్మవారికి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం,శ్రీభద్రకాళీ,శ్రీవీరభద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం బిల్వపత్రాలతో స్వామి వారికి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమాలు జరిగాయి.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.కొందరు ఉదయం సమయాల్లో..మరి కొందరు మహిళలు సాయంత్రం వేళల్లో అభిషేకం చేయించుకున్నారు.ఉపవాసంతో సాయసంధ్యావేళ కొందరు భక్తులు వత్తులతో ధీపాలు వెలిగించారు.ఈ సందర్భంగా అర్చకులు నాగరాజుశర్మ మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేయటం వలన సర్వసౌభాగ్యములు,మారేడు ధలాలతో శివ అష్టోత్తరం వల్ల భోగభాగ్యాలు,వీరభద్రస్వామి పాలాభిషేకం వలన నరఘోష నివారణ జరుగునని తెలియజేసారు.అర్చకులు చిలుకూరు వెంకటేశ్వరశర్మ కార్తీకమాసం విశిష్టతపై వివరిస్తుంటే భక్తులు శ్రద్ధగా ఆలకించారు.శ్రీజనార్ధనస్వామి ఆలయంలో అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసారు.ఇదే విధంగా కార్తీకమాసం పురస్కరించుకుని మండలంలోని అత్తోట,తూము లూరు,మున్నంగి ,వల్లభాపురంతో పాటు పలు గ్రామాలలోని శివాలయాలలో ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామం చల్లగా ఉండాలని..ఆయురారోగ్యాలతో తమ కుటుంబం చల్లగా ఉండాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు.మహిళలు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇంట్లో ధీపారాధన చేసుకుని భోజనం చేసారు.కార్యక్రమంలో చివులూరు సుధాకర్ శర్మ,చిలుమూరు సుబ్బరాయశర్మ,భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,అక్టోబరు 31 ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పష్టం చేసారు.సోమవారం మండల పరిధిలోని మున్నంగిలో రూ.62 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని రైతుభరోసా కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రజాప్రతినిధులతో కలసి ఆయన ప్రారంభించారు.అనంతరం సచివాలయ ఉద్యోగులు,వలంటీర్లు,మండల స్థాయి అధికారులు,నాయకులతో కలసి గడప గడపకు వెళ్ళి వారికి ఈ ప్రభుత్వంలో గత 3 సంవత్సరాల నుంచి అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను



వారు వారి కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని వివరించారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వైఎస్సార్ పెన్షన్,వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపుదల,వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ భరోసా,వైఎస్సార్ చేదోడు,అమ్మఒడి,జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన,పీజురీయంబర్స్‌మెంట్, వైఎస్సార్ నేతన్న నేస్తం,సున్నా వడ్డీ రుణాలురైతు భరోసా పథకాలు,ఆరోగ్యశ్రీ సేవలు,పేదలందరికీ ఇల్లు,జలయజ్ఞం,మన బడి నాడు-నేడు, వైఎస్సార్ కంటి వెలుగు,వైఎస్సార్ భీమా,వైఎస్సార్ సంపూర్ణ పోషణ,వైఎస్సార్ కళ్యాణ కానుక,వైఎస్సార్ చేయూత మొదలైన పథకాల ద్వారా మరియు ఎన్నో సబ్సిడీ స్కీముల ద్వారా ప్రజలకు జగనన్న ఈ ప్రభుత్వంలో చేస్తున్న మంచిని..ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారం కోసం పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని కానీ జగనన్న ఇచ్చిన మాట కోసం ఎన్ని అవాంతరాలు వచ్చిన ఎదుర్కొని ఈ పథకాలను అమలు పరిచారని తెలిపారు.వైసిపి ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకురావాలని కోరారు.గడప గడప కార్యక్రమానికి ప్రజలు నీరాజనం పడుతున్నారని తెలిపారు.గడప గడప కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను 6 నెలల్లో పరిష్కరించనున్నట్లు తెలియజేసారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ వేమూరు దీనమ్మ,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య,ఏఓ వెంకట్రావు,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి,అవుతు పోతిరెడ్డి,కళ్ళం వెంకటప్పారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన సేవలు అందించాలి: జేసీ రాజకుమారి



గుంటూరు, అక్టోబరు 31, ప్రభాతవార్తః తమ పరిధిలోని రైతులకు నాణ్యవంతమైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ రాజకుమారి కోరారు. అంకమ్మనగర్ ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడీఏ కార్యాలయాని ్ని సోమవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు, ఏడీఏ గోళకారం శ్రీనివాసరావు, గుంటూరు రూరల్ మండల వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## 'అవగాహన'..లో పటేల్‌కు నివాళి

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త : సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు భారతదేశ చరిత్రలో ఒక మహోన్నత స్థానం ఉందని,ఉక్కుమనిషిగా సర్దార్‌గా పేరొందిన వల్లభాయ్ పటేల్ కోట్లాది



భారతీయులకు ఆత్మీయుడని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో జరిగిన సర్దార్ జయంతి సభలో ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాటా ్లడుతూ వల్లభాయ్ పటేల్ సహనశీలి,శాంతికాముకుడని ఆయన మనోధైర్యం గురించి ఎంత చెప్పినా చాలదని,ఎంతటి విపత్తు వచ్చినా కించిత్తు చలించక ఆత్మవిశ్వాసంతో మనోధైర్యంతో ముందుకు సాగి ఆ సమస్యను ఎదుర్కొని తగిన పరిష్కారం చూసేవరకు విశ్రమించేవారు కాదన్నారు.ప్రముఖ భాషా పండితుడు రాజన్న మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఉన్న 565స్వతంత్ర సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో పటేల్ చూపిన తెగువను,రాజనీతిని గురించి ప్రజలెప్పుడు మరి ్చపోరన్నారు.తొలుత పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ ్య,న్యాయవాది శ్రీనివాసరావు,సిహెచ్ చలమారెడ్డి ప్రసంగించారు.

## 'హిందూ ఫార్మసీ' లో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** స్థా ్ధనిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ తరుపున జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి మధుసూదనరావు తెలియజేశారు.కార్యక్రమానికి కళాశాల గౌరవ ఛైర్మన్ డాక్టర్ ఎం.రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించి బిజేపి నాయకురాలు,మంగళగిరిలోని నరసింహస్వామి ఆలయ పాలకమండలి సభ్యురాలు జూపూడి హైమావతి యజ్ఞునారాయణ ను సాదరంగా ఆహ్వానించారు.సర్దా ్దర్ వల్లభాయ్ పటేల్ దేశానికి ప్రథమ డిప్యూటీ ప్రధానమంత్రిగా చేసిన విశిష్ట లక్షణాలను,నాయకత్వ ప్రతిమను గురించి విద్యార్థులకు తెలియజేశారు. జూపూడి హైమావతి యజ్ఞునారాయణ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రవికుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య,అధ్యాపకులు ఇందిరా ప్రియదర్శిని,ఎస్ సరళ,మౌనిక,షేక్ సర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలో బిసీలకు 50శాతం సీట్లు కేటాయించాలి

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు అన్నీ రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తు ్తన్నాయి.కానీ బీసీల న్యాయమైన హక్కుల గురించి ఆలోచించడం లేదని ఏపి బీసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక చుట్టగుంటలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభలో బిసీలకు 50శాతం ప్రాతినిధ్యం




కల్పించకుండా రాజకీయ నేతలు బిసీలను రాజకీయంగా ఎదగనీయకుండాల అణచివేస్తున్నారన్నారు.పార్లమెంట్ సిగ్మెంట్‌లో బీసీలకు 12సీట్లు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 75సీట్లను రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు.బీసీలు చైతన్యవంతులై న్యాయపరంగా తమకు రావాల్సిన హక్కులపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మల్లె ఈశ్వరరావు,నేతలు కొల్లూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని వ్యాఖ్యలు అర్ధరహితం

### --జనసేన జిల్లా అధ్యక్షుడు 'గాదె' విమర్శ

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఏ రాజకీయ పార్టీలో అయినా పదవులు రావాలి అంటే ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడాలని,వైకాపా ప్రభుత ్వంలో మాత్రం ప్రతిపక్ష నేతల్ని,అడ్డగోలుగా తిట్టి ్టనవారికి,భౌతికదాడులు చేసినవారికి మాత్రమే పదవులు లభిస్తాయని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ నాయబ్ కమాల్‌తో కలసి ఆయన మాట్లాడారు.వైజాగ్ ఉదంతంలో అరెస్టయిన



జనసేన పార్టీ నాయకులని పవన్ కళ్యాణ్ సనా ్మనించడంపై మాజీమంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యాల్ని గాదె ఖండించారు.మంత్రి పదవిపోయి ఖాళీగా కూరు ్చన్న పేర్ని చెప్పే చిలక పలుకులు ఆపితే బాగుంటుందని ఎద్దేవ చేశారు.అరాచకాలకు,దాడులకు అధికారికంగా పేటెంట్ హక్కులు తీసుకున్న వైసీపీ నేతలు నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లి ్లించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో వైసీపీ కార్యకర్త దగ్గర నుంచి శాసనసభ్యులు మొదలుకొని మంత్రులు సైతం అరాచకాలకు,దాడులకు తెగబడటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాష్ట్ర కార్యదర్శి షేక్ నాయబ్ కమాల్ మాట్లాడుతూ జనసేన పార్టీ పేరు వింటే చాలు వైసీపీ నేతలు ఉలిక్కిపడుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు,బిట్రగుంట మల్లిక,జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్,జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి,కొర్రపాటి నాగేశ్వరరావు,దాసరి వెంకటేశ్వరరావు,ఆదిశేషు,వడ్డె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన అవసరం

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** రొమ్ము క్యాన్సర్ పట్ల సరైన అవగాహన ఉంటే ఈ వ్యాధిని ప్రారంభదశలో గుర్తించవచ్చని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అన్నారు.సోమవారం జిజిహెచ్ నాట్కో క్యాన్సర్ కేంద్ర ఆవరణలో చలపతి ఫార్మాసి కళాశాల ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం ముగింపు రోజు జరిగిన



ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ క్యాన్సర్ గడ్డలను ముందుగా గుర్తించి వైద్యులన సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. క్యాన్సర్ విభాగం హెచ్‌ఓడి డాక్టర్ దుర్గా ప్రసాద్,డాక్టర్ శివరామకృష్ణ,డాక్టర్ ఎన్‌వి రామారావు,డాక్టర్ ఎం శ్రీనివాస్,డాక్టర్ మాధురి,నర్సింగ్ సూపరింటెండెంట్లు షేక్ సమీనా,కిరణ్మయి,పి.పద్మ,నాటో ్క కో-ఆర్డినేటర్ అశోక్‌కుమార్,అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**దుర్గి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి ఆత్మకూరు సమీపంలో జరిగింది. మాచర్లకు చెందిన కిట్ల వంశీకృష్ణ/20/ ఆదివారం అర్ధరాత్రి మాచర్ల నుండి ద్విచక్రవాహనంపై కారంపూడికి వెళ్తుండగా మార్గమధ్యలో ఆత్మకూరు అడ్డరోడ్డు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో వంశీకృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న దుర్గి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం జగన్‌కు సహకారం అందించండి

### మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు రానున్న కాలంలో సహయం పొందిన ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని 26వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి విడదల రజిని పాల్గొని మూడున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రికి వార్డు పరిధిలోని మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, పట్టణ మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, వార్డు కౌన్సిలర్ చెంబేటి భారతి, వైసిపి కౌన్సిలర్ అన్నపురెడ్డి శ్రీలక్ష్మీ, వైసిపి నాయకులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.



## మదర్‌థెరిస్సాకాలనీ, లక్ష్మీపురం కాలనీల్లో పారిశుద్ధ్యం తీరు అధ్వానం

### తెదేపా కౌన్సిలర్లు ఆరోపణ

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డులో వార్డు పరిధిలోని మదర్‌థెరిస్సా కాలని, లక్ష్మీపురం కాలనీలలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్న స్థితికి చేరిందని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు ఆరోపించారు. సోమవారం ఆ వార్డులోని కాలనీలను ఆ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కాలనీలలో కాలువలు, వీధుల్లో చెత్త, చెదారం పేరుకుపోయి ఆపారిశుధ్యం తాండవిస్తుందన్నారు. ఈ కాలనీలలో పర్యటిస్తూ లక్ష్మీపురం అంతా మురుగునీరు, వర్షపునీరుతో జలమయంఅయి ప్రజలు పడే అవస్థలను అడిగితెలుసుకున్నారు. రోడ్లపై మురుగునీరు పారుతున్నా, వీధులలో చెత్త కుప్పలు పేరుకుపోయినా, ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నా, విషజ్వరాలు ప్రబలుతున్నా, కాలువలలో పూడిక తీయకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండిపోయిందని వారన్నారు. చెత్త కుండీలలో ఉండాలిసిన వ్యర్ధాలు రోడ్లపైనే దర్శనమిస్తున్నాయన్నారు. ఫలితంగా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి దుస్థితిలేకుండా చూడాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంగా సుజాత, టిడిపి కౌన్సిలర్లు కొత్త కుమారి, కనమర్లపూడి తిరుమల లక్ష్మీ, కూనల ప్రమీల, కంచర్ల అరుణ, రాయని హరిత, టిడిపి నాయకులు జంగా వినాయకరావు, వార్డు నాయకులు ఆరెకట్ల భూలక్ష్మీ, సాలిబాయి, మాధవి, నాగూర్‌మీరావలి, మధు, రంగా, వెంకి, జంగా శివ, కుప్పాల వెంకట్రావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## మైనారిటీలపై దాడులను అరికట్టాలి

### -తెదేపా మైనారిటీ నేతల నిరసన

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని రహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఆర్మీ జవాన్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన షేక్ బాజీపై వైసిపి సానుభూతిపరులు గడ్డపలుగుతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాజీని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం తలకు బలమైన గాయాలు కావటంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లమని స్థానిక వైద్యులు సూచించారు. కాగా అతనిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి రాత్రి 9 గంటలకు తీసుకువెళ్లగా ఎమర్జెన్సీ కేసుకింద స్కానింగ్ చేసిన వైద్యులు స్ట్రెక్చర్ మీదనే ఉంచి తెల్లవారుఝామున 5గంటల వరకు వైద్యం అందించకపోవటం ఏమిటని సోమవారం టిడిపి మైనారిటి నాయకులు ఎర్పాటుచేసి విలేకరుల సమావేశంలో ప్రభుత్వ వైద్యాధికారులను నిలదీసారు. ఈ విషయాని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు తెలపటంతో రాష్ట్ర మైనారిటి సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తక్ మహ్మద్‌ను జిజిహెచ్‌కు వెళ్లి చికిత్స వివరాలు తెలుసుకోమని ప్రత్తిపాటి చెప్పారు. దానితో మౌలానా ముస్తక్ మహ్మద్, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి వంశీ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విషయాలు తెలుసుకున్నారు. అక్కడ విధులలో ఉన్న వైద్య సిబ్బందిని బాజీకి ఎందుకు వైద్యసేవలు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. అదే సమయంలో అక్కడకి వచ్చిన జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్‌ను ఏవరు వద్దని చెపితే మీరు వైద్యం చేయటంలేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారా అని ప్రశ్నించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆందోళన చేపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆర్మీ జవాన్లకు రక్షణ లేదని, రిటైర్డ్ జవాన్‌పై హత్యాయత్నం చేస్తే పోలీసులు ఇంతవరకు ఏందుకు కేసు నమోదు చేయలేదని వారు ప్రశ్నించారు. దీనికి భాద్యులైన నిందితులను కూడా అదుపులోకి తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడి చేసిన వైసిపి నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్‌చేశారు.



## మాజీమంత్రి 'వెల్లంపల్లి'ని కలిసిన ఆర్యవైశ్య నేతలు

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** విజయవాడలోని బబ్బూరి గార్డెన్స్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు చిలకలూరిపేటనుంచి ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావును కలిసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, సమాచార హకు్క చట్టం ఛీఫ్ కమీషనర్ రేపాల శ్రీనివాసరావు, గిద్దలూరి యంయల్ఎ అన్నా రాంబాబు, ఆర్యవైశ్య మహసభ అధ్యక్షుడు యం ధ్వారకానాద్, కార్పోరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బా చంద్రశేఖర్ తదితరులు పాల్గొనగా వారందరిని స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు, కొప్పురావూరి నాగేశ్వరరావు, మురికిపూడి ప్రసాద్, పొత్తూరి బ్రహ్మానందం కలసి అభినందనలు తెలియచేశారు.



## ఎయంజి ఆధ్వర్యంలో 'ఐక్యత కోసం పరుగు ర్యాలీ'

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఎయంజి మహిళా డిగ్రి కళాశాల ఆధ్వర్యంలో ఐక్కత కోసం పరుగుర్యాలీని సోమవారం నిర్వహించారు. ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి ఆదేశాల మేరకు సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమంలో బాగంగా కళాశాలకు చెందిన జాతీయ సేవా విభాగం విద్యార్థినిలు నిర్వహించిన ఈ ర్యాలిని ఎయంజి సంస్థ సిఎఓ బి మాశిలామణి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీ నిర్మాణానికి పునాది వేసిన మహోన్నత వ్యక్తి వల్లభాయ్ పటేల్ అన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండేందుకు ఆయన కృషి చేశారన్నారు. దేశాన్ని ఎకత్రాటిపై తీసుకురావటానికి పటేల్ ధృడ సంకల్పంతో పనిచేశారని, ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియచేశారు. ఈ ప్రదర్శన కళాశాల నుంచి నరసరావుపేట సెంటర్ వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బి సుకన్య, యన్ఎస్ఎస్ అధికారులు మౌనిక, సరళ తదితరులుపాల్గొన్నారు.




## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డులో మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో మద్యాహ్నం భోజన పథకాన్ని వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ విద్యార్థులను అడిగి భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

**నాదెండ్ల, అక్టోబరు31, ప్రభాతవార్త:** పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాదెండ్ల గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో నెహ్రు యువకేంద్రం గుంటూరు ఆధ్వర్యంలో స్వఛ్ఛభారత్ క్లీన్ ఇండియా 2.0 వెర్షన్, యూనిటి ఆఫ్ రన్ చేయటం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినీలతో కలసి క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరక్టర్లు భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ, అలంగార్ మోహన్, ఎ దాసునాయన, పాఠశాల ఉపాధ్యాయునీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## భాజపా, కాంగ్రెస్ ఆధ్వర్యంలో వల్లభాయ్‌పటేల్ జయంతి

**చిలకలూరిపేట టౌన్, అక్టోబరు31, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల కార్యాలయాలలో సోమవారం భారతరత్న, ఐరన్‌మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు, పార్టీ నాయకలు పొత్తూరి బ్రహ్మానందం, షేక్ మస్తాన్‌వలి, బాలకృష్ణ, రాయుడు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో వల్లభాయ్‌పటేల్, భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్వ వశిష్టవనిత ఇందిరమ్మ అని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు బేతంచర్ల రామకోటేశ్వరరావు, జాష్టి నాగాంజనేయులు, యన్ వెంకటేష్, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, షేక్ నసిరుద్దీన్, దార్ల రాజు, ఆంజనేయులు, సుబ్బారావు, హరిబాబు, వెంకటరత్నం, శ్యాంబాబు, స్వప్నకుమార్, షేక్ బాష, కె రాజ, బి వెంకటేశ్వర్లు, షేక్ ఉమర్‌అలి, సయ్యద్ సజ్జాద్, యం కొండలు, ఖాజాబుడే, సాంబశివనాయక్, రాము నాయక్, అడపా మురళి, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆర్ధికసాయం

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** విద్యార్ధి దశనుండి ఉన్నత ఆశయాలను ఎంచుకొని కష్టపడితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. మండలంలోని మురికిపూడి గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో 10వ తరగతిలో 550 మార్కులకు పైగా సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ10వేలు, 500 మార్కులకు పైన వచ్చిన 13మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ5వేలు, 65మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ2వేలు ఆర్ధిక సహయం అందించారు. ఈ కార్యక్రమంలో గొంటు శ్రీనివాసరెడ్డి, జాలాది సుబ్బారావు, కందుల వీరారెడ్డి, శేషారెడ్డి, ఆదిబాబు, రమేష్, వీరాంజనేయులు, ఇమామ్‌సా, కాటమరాజు, రామరాజు, లక్ష్మీనారాయణ, ఏసురాజు, పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

**చిలకలూరిపేట, అక్టోబరు31, ప్రభాతవార్త:** సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ నాయకులు పేలూరి రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు సుభాని మేస్త్రి, నాయకులు కాసా సాంబయ్య, తాళ్లురి బాబూరావు, బొంతా భగత్‌సింగ్, బి లలిత, కె మంత్రునాయక్, హనుమంతరావు, నాయుడు శివ, యోగయ్య, జయరావు తదితరులు పాల్గొన్నారు.



## 500 మూటల పిడిఎస్ బియ్యంలోడు లారీ స్వాధీనం

**యడ్లపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంగం గోపాల పురం గ్రామంలో అక్రమంగా నిల్వఉంచిన పిడిఎస్ బియ్యంను, లారీని విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్న సంఘటన అదివారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి విజిలెన్స్ డిఎస్ఓ మోహనబాబు తెలిపిన వివరాల ప్రకారం సమాచారం మేర దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన కె సుబ్బారావు అనే వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని లారీలో తరలిస్తున్న సమయంలో దాడులు చేసి పట్టుకోవటం జరిగిందని, బియ్యం మరియు లారీని స్వాదీన పర్చుకున్నామని, సుమారు 500మూటలలో బియ్యం ఉన్నాయని, ఇవి సుమారు 250నుండి300క్వింటాళ్ళవరకు ఉండవచ్చునన్నారు. సంబంధిత నిర్వాహకుడిపై 6ఎ కేసు నమోదుచేయటం జరిగిందన్నారు. ఈ దాడులలో చిలకలూరిపేట ఇన్‌చార్జి సిఎస్‌డిటి కొండారెడ్డి, మాచర్ల సిఎస్‌డిటి మురళీధర్, విఆర్‌వోలు గాయత్రీ, రాయుడు ఉన్నారు.



## ఘనంగా జాతీయ సమైఖ్యతా దినోత్సవ వేడుకలు

**యడ్లపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా పివి నాగాంజనేయులు పర్యవేక్షణలో కళాశాల జాతీయ సేవా సమితీ అధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 174వ జయంతి వేడుకలలో భాగంగా జాతీయ సమైఖ్యతా దినోత్సవ వేడుకలు భిన్నత్వంలో ఏకత్వం అను నినాదముతో కళాశాల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను సోమవారం నిర్వహించారు. కళాశాలలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ పోటీలలో కళాశాలకు చెందిన వివిధ విభాగాలకు చెందిన సుమారు 250మంది విద్యార్థులు పాల్గొనటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా కళాశాల సెక్రటరీ ఎబివి సత్యన్నారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ కిషోర్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పటేల్ దేశానికి చేసిన సేవను అదర్శంగా తీసుకొని భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు ఎవో శ్రీనివాసరావు, సమన్వయ అధికారి జయరావ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రదర్శించిన చిత్రలేఖనాలను పరిశీలిస్తున్న అధ్యాపక బృందం

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**యడ్లపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ అధ్వర్యంలో సోమవారం భారత తొలి ఉపప్రధాని మరియు తొలి హోం మంత్రి అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా సీనియర్ పాత్రికేయులు మానుకొండ రామారావు విచ్చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యడ్లూరి సంజీవరావు, శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, అదినారాయణ, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి ముందే వైద్యం..సద్వినియోగం చేసుకోండి

**యడ్లపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వల్ల గ్రామీణ ప్రాంత వాసులకు ఎంతగానో ఉపయోగ పడతాయని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని, వైద్యులు ఇంటి ముందే వైద్యం చేయటం చాలా అధృష్టమైన విషయమని గ్రామ సర్పంచ్ మల్లవరపు పోలవతి, నాయకులు బళల శివరామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం వైద్యశిబిరాన్ని గ్రామంలో ప్రారంభించారు. వైద్యశిబిరాన్ని జిల్లా డిప్యూటి డిఎమ్‌హెచ్‌వో మరియు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ విచ్చేసి కార్యక్రమాన్ని పరిశీలించి గ్రామస్తులకు తగుసూచనలు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గోపీనాయక్, సాయి కృష్ణ ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 'గొప్పదార్శనికుడు సర్దార్ వల్లభాయ్ పటేల్'

**యడ్లపాడు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** దేశంలోని 562 సంస్థానాలను అంతార్భాగం చేసి భారతదేశ ఐక్యతకు దోహదపడ్డ గొప్పదార్శనికుడని, ప్రాంతీయ విభేదాలను మరచి ఒకే తాటిపై నడవాలని అందుకు విద్యార్థినీ, విద్యార్థులందరూ ప్రతినబూనాలని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉద్బోధించారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత



పాఠశాలలో సోమవారం సాయంత్రం జాతీయ ఏకతా దివాస్ ను ఘనంగా నిర్వహించారు. భాతరదేశ ఉపప్రధాన మంత్రి మరియు హోంశాఖామంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమవరంలో జగనన్న పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంపై సమావేశం

**సత్తెనపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని భీమవరంలో సోమవారం జగనన్న పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంపై అధికారులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు జగనన్న ఇళ్ళ నిర్మాణాలపై సమావేశంలో మాట్లాడారు. లబ్దిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయాలని లబ్దిదారులకు సూచించారు.



## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన సత్తెనపల్లి నాలుగు మండలాల అధ్యక్షులు

**సత్తెనపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను సోమవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన అధ్యక్షులు కలిశారు. ఈ సందర్భంగా వారు కౌలు రైతులకు సహాయంగా రూ.లక్ష చెక్కును పవన్‌కళ్యాణ్‌కు అందించారు. పవన్‌కళ్యాణ్‌ను కలిసిన వారిలో ముప్పాళ్ళ మండల అధ్యక్షులు శిరిగిరి పవన్‌కుమార్, నకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మీ శ్రీనివాస్, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, సత్తెనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వశ్వరరావులు ఉన్నారు.



## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ పౌరహక్కును కల్పించిందని, ఆ హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని తహశీల్దార్ క్షమారాణి అన్నారు. గ్రామాల్లోని పల్లెల్లో అంటరానితనం ఉండరాదని అదే కలిసిమెలిసి ఐక్యతగా ఉండాలన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిపిహెచ్‌డబ్ల్యూ పాఠశాలలో పౌరహక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి-3 కంచర్ల నిర్మల గోవిందు, వైకాపా నాయకులు యోహాను, విఆర్ఓ నరసింహారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆనందపేట కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**సత్తెనపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లబాయ్‌పటేల్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో అనేక సంస్థానాలు విలీనం చేయించటంలో ఆయన తీసుకున్న సాహసోపేత నిర్ణయం అని, ఆయన గట్టి నిర్ణయాల వలనే ఆయనను ఉక్కుమనిషి అని పిలుస్తారన్నారు. ప్రసుత్త ప్రభుత్వం పటేల్ జయంతి దినోత్సవాన్ని భారతదేశ ఐక్యత దివస్‌గా జరుపుకోవడం ఆయనకు ఇచ్చిన గౌరవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కట్టా శంకరరావు, గంటా విజయభాస్కరరెడ్డి, పగడాల సాంబశివరావు, దమ్మాలపాటి వేంకటేశ్వర్లు, ఛందోలు వెంకట మల్లికార్జునరావు, పులిపాటి వేంకటేశ్వర్లు, మందపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్లు నిష్పక్షపాతంగా సేవలు అందించాలి

## - జడ్పీటీసీ సుబ్బారావు

**గుంటూరు రూరల్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** గ్రామ వాలంటీర్లు తమ పరిధిలో నిష్పక్షపాతంగా సేవలు అందించాలని గుంటూరు రూరల్ మండల జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు సూచించారు. ఇటీవల కొత్తగా నియమితులైన వాలంటీర్లకు సోమవారం నియామకపు పత్రాలను అందించారు. తొలుత చినపలకలూరు పంచాయతీలో జరిగినకార్యక్రమంలో ఆయన ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు.



కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కర్నాటపు శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి రాయల్, తురకపాలెం సొసైటీ అధ్యక్షులు తంగేళ్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ తోట నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పరిశోధనలు చేయాలి

## - విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రారంభమైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్

**పొన్నూరు, అక్టోబరు 31,ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రాథమిక పరిశోధనలను విస్తృతం చేయాలని నోబెల్ గ్రహీత సర్ రిచర్డ్ జె.రాబర్ట్స్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్, స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో ఫ్రాంటీర్స్ ఇన్ న్యూట్రిషన్, మెడికల్ జీనోమిక్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను సోమవారం ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాసకులుగా డాక్టర్



**అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వివిధ దేశాల ప్రతినిధులు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు**

సర్ రిచర్డ్ జె.రాబర్ట్స్ మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి నుంచే బేసిక్ రీసెర్చ్‌పై అవగాహన కల్పించడంతో పాటు వారిని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా మారడానికి వీలు కల్పించే ప్రాథమిక పరిశోధనలను చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అందుకు ఉదాహరణగా తాను యూఎస్ఏలోని బోస్టన్‌లో ప్రారంభించిన న్యూ ఇంగ్లాండ్ ల్యాబ్ ్స గురించి తెలియజేశారు. ప్రస్తుతం తన కంపెనీ బిలియన్ డాలర్ల కంపెనీగా ఉందని విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు పరిశోధనా సంస్థలతో అనుసంధానం అవడంతో పాటు పరిశోధనలకు సంబంధించిన ఆర్టికల్ ్సను చదివినట్లయితే మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడుతాయని బెంగుళూరులోని ఐఐఎస్సీ మాజీ డైరెక్టర్ బైరాక్ ఛైర్మన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ జి.పద్మనాభన్ అన్నారు. విద్యార్థులకు నైపుణ్యంతో పాటు పరిశోధనాత్మక ఆలోచనలు కలిగిన విద్యావిధానం ఉండాలని తెలిపారు.విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం ఒకరికొకరు ప్రోత్సాహాన్ని ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. యూఎస్ఏ-కొలంబస్‌లోని ఓహియో స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డీపీఎస్ వర్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనల మీద ఉత్సుకత పెరగాలన్నారు. విద్యార్థులు వారి ఆలోచనలను, శక్తియుక్తులను సరైన దిశలో వినియోగించాలన్నారు. అనంతరం దేశ విదేశాల నుంచి వచ్చిన 700 రీసెర్చ్ ఆర్టికల్స్ నుంచి ఎంపిక చేసిన 350 రీసెర్చ్ ఆర్టికల్స్‌కు సంబంధించిన ఇన్‌బిక్స్-22 పరిశోధన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు 20దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యాసంస్థ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలువీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ సమైక్యతను,సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభాయిపటేల్

## : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,అక్టోబరు 31,ప్రభాతవార్త**

దేశ సమైక్యతను,సమగ్రతను చాటిచెప్పి స్వాతంత్ర్య సమరయోధుడు ఉక్కుమనిషి,దేశ ఐక్యతా వాది,దేశ తొలి ఉప ప్రధాని సర్ధార్ వల్లభాయి పటేల్ అని విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొనా న్నరు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం సిపి క్రాంతి రాణా టాటా జాతీయ సమైక్యతాదినోత్సవం సందర్భంగా తన కార్యాంయలో వల్లభాయిపటేల్ చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభాయిపటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా దేశ సమైక్యతను గుర్తు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బిల్డర్ రాజు హత్య కేసులో నిందితుల అరెస్ట్

## దొంగిలించిన బంగారం,హత్యాయుధాలు స్వాధీనం

**విజయవాడ క్రైం,అక్టోబరు 31,ప్రభాతవార్త** సంవత్సరం క్రితం నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతినగర్,దేవినేని గాంధీపురంలో హత్యకు గురైన పీతల అప్పలరాజు అలియాస్ బిల్డర్ రాజు హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు వెస్ట్ జోన్ ఇంఛార్జి డిసిపి కొల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం అ ఒంటబకె 31న రాజు తన ఇంటిలో గాయాలతో మృతి చెంది ఉన్నాడని సమాచారం మేరకు నున్న పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా చుట్ట పక్కల వారిని విచారించి,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,అనుమానితులపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో నిందితుడైన విజయవాడ,శాంతినగర్‌కు చెందిన కొటారి సాయికుమార్,వెంగళ భవాని శంకర్,కొటారి సుధా రేవతి,వెంగళ శివ పార్వతి,తుమ్మల చూడామణిలను అదుపులోకి తీసుకుని, వారి నుండి హత్యకుపయోగించిన ఆయుధాలతో పాటు చోరీ చేసిన సుమారు 30 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం పీతల అప్పలరాజు విశాఖపట్నం నుండి పనుల నిమిత్తం విజయవాడ దేవీనగర్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తుండేవాడు. అతని వద్ద తాపీ మేస్త్రిగా పనిచేస్తున్న కొటారి సాయికుమార్‌తో రాజుకు పరిచయం ఏర్పడింది. సాయికుమార్ అద్దెకుంటున్న ఇంటిపైకి రాజు అనంతరం అద్దెకు దిగాడు.సాయికుమార్ భార్య రేవతి రాజు బట్టలుతకడం,అతనికి భోజనం పెట్టడం చేస్తుండేది. ఈ క్రమంలో రాజు ఆమెను తన కోరిక తీర్చమని వేధిస్తుండటంతో తాళలేక ఆమె తన భర్త సాయికుమార్‌కు ఆ విషయాన్ని చెప్పింది.దీంతో సాయికుమార్ తన బంధువులైన మిగిలిన వారితో కలిసి రాజు హత్యకు పథకం రచించాడు. ఆ పథకం ప్రకారం రాజుకు రేవతి భోజనంలో ఎలుకల మందు పెట్టింది. అది తిన్న రాజు అపస్మారక స్థితిలోకి జారుకున్నాడు. అది గమనించిన సాయికుమార్,భవానీశంకర్లు ఇంటిలోకి ప్రవేశించి ఇనుపరాడ్లతో తలపై బలంగా కొట్టారు. దాంతో రాజు మెలుకువ వచ్చి ప్రతిఘటించడానికి ప్రయత్నించగా,రేవతి రాజు కాళ్ళు పట్టుకొని అతను కదలకుండా చేసి వారికి సహకరించింది. మృతిచెందాడని తెలిసిన తర్వాత ఎవరో చోరీ చేయడానికి వచ్చి రాజును హతమార్చినట్లుగా నమ్మించడానికి యత్నించారు. కాని పోలీసులు నిందితులపై నిఘా పెట్టడంతో వారి బండారం బయటపడింది.

# రహదార్లను అందంగా తీర్చిదిద్దండి

## : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 31,ప్రభాతవార్త** రోడ్లను అందంగా తీర్చిదిద్దమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ,ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో నేడు జరుగనున్న రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న అత్యున్నతమైన వైఎస ఆర్ లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్,వైఎస్ఆర్ ఎఛీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సిఎం జగన్మోహనరెడ్డి రానున్న సందర్భంగా వారధి నుండి ఏ కనెవ్వన్షన్ సెంటర్ వరకు రోడ్ల పురోగతిని ఆయన సోమవారం పరిశీలించి అధికారులకు ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెంజి సర్కిల్ వద్ద ప్రధాన,అంతర్గత రోడ్లలో పారిశుధ్య నిర్వహణ విధానాన్ని,సైడ్ డ్రెయిన్స్ నందలి మురుగునీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. అనంతరం ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్(ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్,ఎఇ ఎఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్ ఇతర అధికారులు,శానిటరీ సెక్రటరీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'అగ్రిగోల్డ్' బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**అచ్చంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని అచ్చంపేట మండల సిపిఐ నాయకులు పి.కోటేశ్వరరావు అన్నారు. అచ్చంపేట మండల కేంద్రమైన తహాశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేసి సిపిఐ అగ్రిగోల్డ్ ఆధ్వర్యంలో వివిధ



డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ పద్మావతికి అందించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు ఆరు మాసాలలో పూర్తి న్యాయం చేస్తానని, కోర్టు విషయంలో, కంపెనీ విషయంలో తానే చూసుకుంటానని ముఖ్యమ ంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 వేలలోపు బాధితులకు పలు కారణాలతో మిగిలిపోయిన పొదుపుదారులు అందరికీ నేను వెంటనే డిపాజిట్ల సొమ్ము చెల్లింపు జరుగుతున్నట్లు ఆదేశించారన్నారు. పెదకూరపాడు పట్ల సిపిఐ పట్నం సిపిఐ మండల కార్యదర్శి యాల మధుబాబు, సిపిఐ నాయకుల సంపంగుల ఏడుకొండలు, అగ్రిగోల్డ్ ఏజెంట్లు, నరసింహారావు, ఎస్.కె.యాసిన్, రంగారావు, ప్రసాద్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

**దుర్గి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** గ్రామాలలో పారిశుద్ధ ్య చర్యలు చేపట్టాలని డిబిఎఫ్ నాయకులు వడ్డె మధుసూదన్‌రావు ఎంపిడిఒ జి.యల్ గుప్తాకు వినతిపత్రం అందచేశారు. గ్రామాలలో పారిశుద్ధ్యం సరిగా లేక దోమలు విజృంభించి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారన్నారు. సైడు కాలువ ల్లో పూడిక తీయించి బ్లీచింగ్‌ను చల్లించాలని కోరుతూ ఎంపిడిఒకు వినతిపత్రాన్ని అందచేశారు.



# పంపిణీ చేసిన పట్టాలకు భూములు చూపండి

**దుర్గి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

2005లో పంపిణీ చేసిన పట్టాలకు భూములు చూపాలని కాకిరాల, మించాలపాడు, కోలగొట్లకు చెందిన మహిళలు తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. 2005లో ఆ గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసి వర్గాలకు చెందిన 27 మందికి 800సి సర్వేనెంబర్‌లో



భూ పంపిణీ చేసి పట్టాలను, పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. అయితే ఆ భూములు అటవీశాఖకు సంబంధించినవి కావటంతో ఆశాఖాధికారులు సాగు చేసుకునేందుకు లబ్ధిదారులను అనుమతించలేదు. సాగుకు నోచుకోక కాగితాలకే పరిమితమయ్యాయని తమకు భూములు చూపాలని తహశీల్దారుకు యంసిపిఐ రాష్ట్ర నాయకులు అబ్రహంలింకన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అబ్రహంలింకన్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన సాగు భూములు అటవీశాఖవి కావటంతో సాగుకు నోచుకోక నిరుపయోగంగానే ఉన్నాయని అవే భూములను ఫారెస్ట్ అధికారులు అటవీహక్కుల చట్టం క్రింద వేరేవారికి పంపిణీ చేయటం జరిగిందన్నారు. గతంలో పంపిణీ చేసిన డికె పట్టాల స్థానంలో వేరే భూమిని చూపించాలని డిమాండ్ చేశారు. స్పందించిన తహశీల్దారు రమేష్‌కుమార్ గతంలో పంపిణీ చేసిన డికె పట్టాల జిరాక్స్ కాపీని కార్యాలయంలో అందచేయాలని వాటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామినిచ్చారు.

# ఘనంగా ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవం

**విజయపురిసౌత్, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** కార్మికుల హక్కుల సాధన కోసం శతాబ్దకాలం పైగా పోరాటాలు చేసిన ఘనత ఒక్క ఏఐటియుసికే దక్కుతుందని నాయకులు తుమ్మనాధం అన్నారు. ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయపురిసౌత్‌లో గల ఏఐటియుసి కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు.




కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి సిద్దల దానియేలు, గొర్రెముచ్చు ఆంజనేయులు, పెదరాపు నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

**విజయపురిసౌత్, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపిఆర్‌జెసి నాగార్జునసాగర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యత దినోత్సవంలో



వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సేవా విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్, వేణుగోపాల్, రంగాచారి, లింగేశ్వరరావు, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, శ్యామ్, జ్యోతి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**'యువతకు ఆదర్శం సర్దార్ పటేల్'**

యువతకు ఆదర్శం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన బాటలో యువకులందరూ నడిచి దేశభక్తిని పెంపొందించుకోవాలని జేపిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి అన్నారు. సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి వెయ్యి మీటర్ల కవాతు నిర్వహించారు. కళాశాలలో వ్యాసరచన, వకృత్వం, డాక్యుమెంటరీ ప్రదర్శనలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఏపిపి వెంకటరమణ, డాక్టర్ ఎస్.నయీమ్‌భాను, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ బాషా, ఎన్‌సిసి ఆఫీసర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'వృద్ధులు భావితరాలకు మార్గదర్శకులు'

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** వృద్ధులు రేపటి తరాలకు మార్గదర ్శకులని రమా చారిటబుల్ ట్రస్ ్ట నిర్వాహకులు,తెదేపా నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు.గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఎదుట సోమవారం 100మంది వృద్ధులకు,నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దేగల ప్రభాకర్ మాట్లాడుతూ వారిని గౌరవించాల్సిన భాధ్యత యువతపై ఉందన్నారు.ప్రతిఫలాన్ని ఆశించకుండా సేవ చేయడమే రమా చారిటబుల్ ట్రస్టు లక్ష్యమన్నారు.రోజురోజుకి చలి తీవ్రత పెరుగుతున్నందున దుప్పట్లు ఎంతో ఉపయుక ్తమని



అన్నారు.తల్లిదండ్రులతో పాటు పెద్దలను గౌరవించినప్పుడే మనిషిలో నైతిక విలువలు వెల్లడవుతాయన్నారు. నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరముందన్నారు.రానున్న రోజుల్లో పేదలకు,నిరాశ్రయులకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేడతామన్నారు.ఈ కార్యక్రమంలో యర్రగోపు నాగేశ్వరరావు,చౌదరి శ్రీను,మహ్మద్ సీఫ్,బొకి ్కసం శివరామ్,శేఖర్,రమేష్ మధు,మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో పలువురు చేరిక

**అచ్చంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** అచ్చంపేట మండలంలోని పలువురు సోమవారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన



కార్యక్రమంలో పార్టీ నాయకుడు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువాలను కప్పుకున్నారు. అచ్చంపేట మండల అధ్యక్షులు మట్టం వీరభద్రరావు నాయకత్వంలో చెరుకుపాలెం మాజీ అధ్యక్షులు చిలకా దుర్గారావు, అచ్చంపేటకు చెందిన దొడ్డా శ్రీనులకు నాదెండ్ల మనోహర్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనను అంతమొందించేందుకు పట్టుదలగా కృషి చేయాలని నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సురేష్, కందుల గణపతి, యల్లమందయ్య పాల్గొన్నారు.

# 'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి'

**పెదకూరపాడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగాలని నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట, క్రోసూరు, పెదకూరపాడు మండల ఏంద్రాల్లో సిపిఐ అగ్రిగోల్డ్ ఏజెంట్ల ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు, నియోజకవర్గ సిపిఐ నాయకులు పున్న కోటేశ్వరరావు, పోతుగంటి నాగేశ్వరరావు, మధుబాబు, పరగటి రాజు, సంపంగుల ఏడుకొండలు , అగ్రిగోల్డ్ ఏజెంట్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులపై చర్యలు తీసుకోవాలి

**సత్తెనపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** రెంటపాళ్ళ జనసేన పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘ నాయకులు ఆదివారం రాత్రి పట్టణంలోని గుంటూరు - మాచర్ల రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకుడు పెండెం బాబురావు మాట్లాడుతూ రెంటపాళ్ళ గ్రామానికి చెందిన జనసేన నాయకులు కొత్తమాలపల్లె ఎస్సీ వర్గాలపై అణుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. అణుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# జాతీయ సమైక్యత సమగ్ర అవగాహన ర్యాలీ

**పెదకూరపాడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** జాతీయ సమైక్య సమగ్ర ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కచేరి సెంటర్ వరకు ప్రధాన వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి బెల్లంకొండ మీరయ్య ర్యాలీలో పాల్గొని జాతీయ సమైక్యత సమగ్రత గురించి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తన ఆకరిక్షణం



వరకు వన్ ఇండియా సుప్రీమ్ ఇండియా అనే నినాదంతో తన ప్రతిక్షణాన్ని దేశ సేవకే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి దేశ ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏకుల ప్రసాదరావు, ఉపాధ్యాయులు సాంబశివరావు, హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 'గిరిజన బాలుర వసతిగృహాన్ని కొనసాగించాలి'

**అచ్చంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని కొనసాగించాలని కోరుతూ కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు విద్యార్థి సంఘం నాయకుడు సందెపోగు అశోక్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం గిరిజన వసతి గృహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సుమారు 100-150 మంది వరకు విద్యార్థులు ఈ వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. అయితే కొంతకాలంగా వసతి గృహానికి సరైన పర్యవేక్షణ లేకపోవడంతో తల్లిదండ్రులు విద్యార్థులను వసతి గృహంలో ఉంచడం లేదని, దీని కారణంగా ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు మాత్రమే వసతి గహాన్ని ఉంచుతున్నట్లుగా తెలిసిందన్నారు. వెంటనే వసతి గృహానికి సరైన వసతులు, వార్డెన్, వాచ్‌మెన్‌ను నియమించి వసతి గృహాన్ని కొనసాగించాలని కోరారు.

# కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు

**సత్తెనపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : పట్టణంలోని** దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయంఒ కార్తీకమాస సోమవారం పర్వదినం వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రత్యేక పూజ శివ దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. కార్తీక సోమవారం మొదటి వారం కావడంతో ఆలయం భక్తులతో పోటెత్తింది. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయ ఆవరణలో కార్తీక దీపాలను వెలిగించారు.



# ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో న్యూటి గార్డెన్

**రాజుపాలెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో న్యూటి గార్డెన్‌ను జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూట్రి గార్డెన్ ద్వారా ఎటువంటి విషపూరితమైన అవశేషాలు లేని ఆహారం తీసుకోవచ్చున్నారు. ప్రతి ఇంటిలో న్యూటి గార్డెన్‌ను ఉంచి తలసరి ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి, శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ నందకుమార్, యూనిట్ ఇన్‌చార్జి శివకృష్ణ, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి నుంచి 'ఉపాధి హామీ' గ్రామ సభలు

**పెదకూరపాడు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** నవంబర్ 1వతేదీ నుంచి 2023-24 సంవత్సరానికి జాతీయ ఉపాధి హామీ పనుల అంచనాలు, లేబర్ బడ్జెట్‌పై మండలంలోని 20 గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఏపీవో కోటేశ్వరరావు సోమవారం తెలియజేశారు. 1న బలుసుపాడు, గారపాడు, 2న కాశిపాడు, హుస్సేన్‌నగరం, 3న తమ్మవరం, రామాపురం, 4న పరస, చిన్నమక్కెన, 5న కంభంపాడు, 7న 75 తాళ్ళూరు, 9న అబ్బరాజుపాలెం, 10న జలాల్‌పురం, 11న బుచ్చియ్యపాలెం, 14న ముస్సాపురం గ్రామాల్లో ఉదయం 10 గంటలకు గ్రామ సభలు జరుగుతాయని పేర్కొన్నారు.



